



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు 13


## మణికొండ మున్సిపల్ అభివృద్ధే నా ధ్యేయం...

### పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్..





మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): మణికొండ మున్సిపల్ అభివృద్ధే నా ద్యేయం అని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మణికొండ మున్ని పల్‌లోని మున్సిపల్ ప్రత్యేక అధికారి జె. శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో పలు కాలనీలలో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. మిగతా 2లో

## విద్యుత్ శాఖలో కరెంట్ కంటే.. కరెప్షన్ ఎక్కువ!

- మీటర్ కావాలంటే ముట్టజెప్పాల్సిందేనా...?
- ఒక్కో పనికి.. ఒక్కో రేటు కేటాయింపు..!
- వికారాబాద్‌లో విద్యుత్ అధికారులపై అవినీతి ఆరోపణలు..



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):** వికారాబాద్ విద్యుత్ అదికారులపై అవినీతి గాలులు వీస్తున్నాయి. మానవుడికి కరెంట్ తప్పనిసరి అయ్యింది కరెంటు లేనిదే మనుగడ లేని ఈ తరుణంలో కొందరు విద్యుత్ అధికారులు దాన్ని ఆసరగా తీసుకొని అక్రమంగా సంపాదించి వారి ఆస్తులను కొండల మాదిగా పెంచుకుంటున్నారు. ఇటీవల ఇబ్రహింబాగ్‌లో ఏడిఈ అంబేద్కర్ వందల కోట్ల విలువైన ఆస్తులు బయపడిందంటే ఆ శాఖలో అవినీతి ఎంత ఉందో ఆర్ధం చేసుకోవచ్చు. ఇక వికారాబాద్ విద్యుత్ అధికారుల పనితీరు విషయానికి వస్తే... చిన్న పనుల నుంచి పెద్ద కనెక్షన్ల వరకూ ప్రతిదీ ముడుపు లేకుండా పనులు ముందుకు సాగవు అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మిగతా 3లో

## చినుకు పడితే ప్రజలకు వణుకే...

- బండి గార్డెన్ రోడ్డుకి మోక్షమెపుడో.. - వర్షం పడితే వరదేమోక్షం
- ఆధ్వాన్నంగా బండి గార్డెన్ రోడ్డు.. - ప్రభుత్వాలు మారినా బండి గార్డెన్ రోడ్డు తీరు మారలేదు - పాలక వర్గం పదవీ కాలం ముగిసినా బండి గార్డెన్ రోడ్డు పనులు పూర్తి కాలేదు. - అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):** చినుకు పడితే బండిగార్డెన్ రోడ్డు చుట్టు పక్కల కాలనిల ప్రజలకు వెన్నులో వణుకు పుడుతుంది. పీర్జాదిగూడ నగరంలో ప్రధాన రహదారిగా పేరుగాంచిన బండి గార్డెన్ రోడ్డు ఏళ్ళు గడుస్తున్నా ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి మాత్రం నోచుకోకపోగా కనీసం మరమ్మతులు కూడా చేపట్టిన పాపాణ పోలేదని స్థానికులు వాపోయారు. మిగతా 3లో

## పోటీతత్వంతోనే విజయాలు సొంతం

### పెంజర్లలో మండలస్థాయి ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): గెలువాలన్న తపన, పోటీతత్వం ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా విజయాలను సొంతం చేసుకోవచ్చని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రీడాకారులంతా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, గెలిచినవారు ఆనందంతో అక్కడితో ఆగిపోకుండ, ఓడినవారు కుంగిపోకుండ మరింత పట్టుదలతో కృషిచేస్తే విజయాలు కైవసం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఇఓ అంగూర్‌నాయక్ ఆధ్వర్యంలో ఎస్‌జిఎఫ్ 69వ మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులతో కలిసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మిగతా 2లో



# నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## "ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యం బువ్వ ఎక్కడ..?"

బాలాపూర్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 19):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఆమె, వెంటనే మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తరువాత విద్యార్థులతో మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. సన్న బియ్యం ఇవ్వాల్సిన చోట దొడ్డు బియ్యం వాడుతున్నారని తెలడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న బియ్యం అందిస్తున్నామని అబద్ధాలతో ప్రచారం చేస్తూ, విద్యార్థులను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు రోజురోజుకీ క్షీణిస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మధ్యాహ్న భోజనం సరఫరా చేసే వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో, వారు స్వంత డబ్బులతో పిల్లలకు భోజనం పెడుతున్నారని పాఠశాల సిబ్బంది వివరించారు. దీనిపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి పెట్టాలి



అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాదర్గుల్ మరియు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ఈ సందర్శనతో మరోసారి స్పష్టమైందిని నియోజకవర్గం శాసనసభ్యుల సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

# పోరాటం కమ్యూనిస్టులదైతే ఆర్భాటం బీజేపీదా?

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్
- రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..
- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీజేపీకి సంబంధం ఏమిటని, పోరాటం కమ్యూనిస్టులదైతే ఆర్భాటం బీజేపీదా అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ విమర్శించారు. గురువారం రాత్రి మండలంలోని తిప్పాయిగూడ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యతో కలిసి భూపాల్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాయుధ పోరాటంలో మచ్చుకైనా కనిపించని మతోన్మాదులు ఆ పోరాటానికి వారసులమంటూ సభలు పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. 1913లో హిందూ మహాసభ, 1952లో ఆర్ఎస్ఎస్, 1951లో జనసంఘ్ ఏర్పడితే ఆ పోరాటం జరిగిన కాలంలో మీరెందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. నిజాం తెలుగు మాట్లాడకూడదని ఉర్దూ మాత్రమే ఉండాలని చెప్పినట్లు గానే నేడు బీజేపీ కూడా హిందీ మాత్రమే మాట్లాడాలని మాతృభాష మాట్లాడకూడదని చెబుతున్నారని ఆరోపించారు. ★ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. నిజాం నవాబుకు తాబేదారులుగా ఉన్న దొరలు, భూస్వాములు పటేల్, పట్వారీలు జాకీర్దారులు, జమీందారులు పేదలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారిపైన దౌర్జనాలు చేస్తూ విపరీతమైన పనులను మోపడంతో వాటిని సహించలేక ప్రజల్లో తిరుగుబాటు వచ్చి కమ్యూనిస్టుల నాయకత్వంలో సంఘాలను ఏర్పాటు చేసుకొని కుల, మత ప్రాంతాలకు అతీతంగా దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 3వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేవారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, గోరెంకల నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, మహిళా నాయకురాలు గోరెంకల కృష్ణవేణి, డివైఎఫ్ఐ నాయకులు ఒగ్గు ప్రభాకర్, బాలకృష్ణ, సత్తయ్య, ఐలయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రధానిచే స్వచ్ఛభారత్‌కు శ్రీకారం

- నందిగామలో బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి ఆధ్వర్యంలో సేవా పక్వాడ్ కార్యక్రమం
- ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్
- మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): దేశప్రజల ఆరోగ్యపరిరక్షణను కాంక్షించి ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ అన్నారు. పరిసరాలు పరశుభ్రంగా వుంటేనే ప్రజలకు అంటువ్యాధులు ధరిచేరవని కేంద్ర ప్రభుత్వం ఈ పధకాన్ని ప్రతియేటా సమర్ధవంతంగా అమలుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో శుక్రవారం సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ఎదుట స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. వర్షాకాలంలో ప్రజలకు అంటువ్యాధులు ధరిచేరకుండ ఉండేందుకు ప్రధాని నరేంద్రమోది పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి మాట్లాడుతూ గుడి, బడి బాగున్న గ్రామాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయని, గుడులు, బడుల్లో పరిశుభ్రత నెలకొన్నప్పుడే ప్రశాంతత స్యాపడుతుందన్నారు.పరధాని నరేంద్రమోది ప్రభుత్వ హాయంలోనే భారత్ సంపూర్ణ ఆరోగ్య దేశంగా విరాజిల్లుతుందని అరవింద్‌చారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ఎంకిరాల నర్సింహ్మాగౌడ్, పి. హేమంత్ నాయక్, మాజీ అధ్యక్షులు చెన్నయ్య, మండల సేవా పక్వాడ్ కో కన్వీనర్ విక్రాంత్‌గౌడ్, నాయకులు రాజశేఖర్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



# మణికొండ మున్సిపల్ అభివృద్ధే నా ధ్యేయం...




**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని వార్డు 1 హెచ్ ఐజి చిత్రపురి కాలనీ యందు 67లక్షలతో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్, హెచ్ఐజి డూప్లెక్స్ చిత్రపురి కాలనీ నందు 15లక్షలతో ఏర్పాటుచేసి పార్కు, వార్డు 1, 2 చిత్రపురి కాలనీ యందు 140 లక్షలతో ఏర్పాటు చేసిన కమ్యూనిటి హాల్, వార్డు 8 అల్కాపూర్ రోడ్ నెంబర్ 30 నందు 33లక్షలతో ఏర్పాటు చేసిన బి.టి. రోడ్డు, అల్కాపూర్ రోడ్డు 24లో రాయల్ క్యాస్టిల్ యందు 60లక్షలతో ఏర్పాటుచేసిన యూజిడి పైప్‌లైన్‌ను ప్రారంభించడంలో జరిగింది. అంతే కాకుండా వార్డు 8లో స్పోర్ట్ పార్కు మరియు డెవలప్‌మెంట్ పార్కు 150 లక్షలతో శంకుస్థాపన, వార్డు 9 యందు పార్కు 2లో 40లక్షలతో డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపనతో పాటు పలు కాలనీలలో మొత్తం 648 లక్షలతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్, డిప్యూటి ఈఈ. శివసాయి, సంజయ్ మరియు మాజీ కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీతత్వంతోనే విజయాలు సొంతం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులంతా చదువుతోపాటు క్రీడా రంగంలో మక్కువ పెంచుకొని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని సూచించారు. పట్టుదలతో కృషిచేసి క్రీడల్లో సత్తా చాటవచ్చని తెలంగాణ ప్రభుత్వం ప్రతిభకలిగిన గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సహాం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ అరుంధతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, జంగ నర్సింహ్మా, ఎల్లారం శేఖర్‌రెడ్డి, దేవేందర్ ముదిరాజ్, జగన్, ఎమ్మె సత్తయ్య, బొంతల రవీందర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మాజీ ఉపసర్పంచ్‌లు కుమ్మరి రమేష్, పాముల రమేష్, ఏఎంసీ చైర్మన్ మంగమ్మ, నాయకులు నవీన్‌చారి, కమ్మరి జనార్ధన్ చారి, ఎర్రోళ్ల జగన్, చిలకమర్రి నర్సింహ్మా, చింత సాయి తేజశ్వర్, దేశాల రమేష్, దేశాల భీమయ్య,తీగా పూర్ ఆంజనేయులు,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,జగన్ గౌడ్, బోకుల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, చంద్రశేఖర్, స్వామి, పిడిలు మోనాలిసా, శ్రీలత, నవనీత, సెక్రటరీ గౌస్, దామోదర్ రెడ్డి, బుచ్చిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,కృష్ణ,శ్రీధర్, యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి నలుగురికి గాయాలు


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్

ట్రాక్టర్ బోల్తా పడటంతో మృతి చెందిన జంగయ్య,

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : ట్రాక్టర్ బోల్తాపడి ఒక వ్యక్తి మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయిన ఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వెల్దండ మండలం కోట్ర గ్రామానికి చెందిన దుద్దుకురి జంగయ్య గత రెండు నెలలుగా మిడ్జిల్ మండల కేంద్రంలో సిమెంట్ ఇటుకల తయారీ పనులకు వెళ్తుండేవాడు. శుక్రవారం జంగయ్య తనతో పాటు నలుగురు కూలీలతో సిమెంటు ఇటుకలను ఒక ట్రాక్టర్‌లో లోడు చేసుకొని మాధాయిపల్లి గ్రామానికి వస్తుండగా మాధాయిపల్లి గ్రామ సమీపంలో అదుపతప్పి ట్రాక్టర్ ట్రాలీ బోల్తపడటంతో జంగయ్య తలకు బలమైన రక్త గాయం అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురికి రక్తగాయాలు అయ్యాయి. మృతుడు జంగయ్య కుమారుని ఫిర్యాదు మెరకు ట్రాక్టరుని నిర్లక్ష్యంగా నడిపిన వారనాసి రాములపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# స్మశాన వాటికలు, దర్గాను తొలగించే ప్రయత్నం సరైంది కాదు

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 19):** కొడంగల్‌లో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో స్మశాన వాటికలు, దర్గాను తొలగించే ప్రయత్నం సరైంది కాదని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా కోస్గి రోడ్డు మార్గంలో, టెలిఫోన్ ఎక్సెంజ్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలు, పోలీస్‌స్టేషన్ సమీపంలోని దర్గాను తొలగించే నిర్ణయం సరైంది కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించేందుకు వెనుకాడేది లేదన్నారు. అభి వృద్ధికి తాము వ్యతిరేకం కాదని, కానీ రోడ్డు విస్తరణ పనుల్లో మతపరమైన వాటిని తొలగించకుండా వాటి పక్క నుంచి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లిలో దర్గా పక్క నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా కొడంగల్‌లో స్మశాన వాటికలు, దర్గాను తొలగించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో షేక్ రుమాన్, ఎండీ.సర్తాజ్ హుసేన్, సయ్యద్ ముస్తఫా, షేక్ అజహర్, ఎండీ.ముర్తజా హుసేన్, ఎండీ.ఏజాజ్, ఎండీ.రిజ్వాన్, ఎండీ.కాజీమ్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్.బీ.గుల్షన్

# యాలాల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో ఎన్నికల జోష్






**యాలాల మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 19)** మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల కమిటీ మోడల్ ఎన్నికల ద్వారా విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. శుక్రవారం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెడ్ బాయ్,హెడ్ గర్ల్ పదవులకు విద్యార్థులు పోటీపడ్డారు. ఈవీఎం తరహాలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 430 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ ప్రక్రియలో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేష్ ప్రసాద్ వ్యవహరించాడు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధరామేశ్వర్ ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నందిని పాల్గొన్నారు.

# తట్టెపల్లిలో ఉప్పొంగిన జల సిరి...

- తట్టెపల్లిలో బోరు మోటారు నుండి ఉబిలి పడుతున్న నీరు
- ఆనందంలో రైతన్నలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):** జిల్లా అధిక వర్షాలు పడటంతో భుగర్భజలాలు పెరిగాయి. తాజాగ పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామంలో రైతు పోచారం మల్లప్ప గత నాలుగు ఏళ్ల క్రితం పోలం వద్ద 300 ఫీట్ల బోరు వెయించాడు. మొత్తం ఆరు ఎకరాల పంట పోలంలో సుమారు నాలుగు ఎకరాల వరకు చెరుకు పంటను సాగు చేస్తున్నాడు. అయితో సుమారు నెల రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రైతు బోరు మోటారు నుండి నీరు ఉబిలి వస్తున్నాయి. పంటలకు అవసరం ఉన్నంత నీరు పెట్టడ మిగిత నీరును వాగులకు వదలడం జరుగుతుందని రైతు మల్లప్ప తెలియచేశారు. తట్టెపల్లి గ్రామంలో సుమారు 10 మందికి పైగా బోరుల నుండి ఇదే విదంగా నీరు వస్తుందని, కాగ మల్లప్ప బోరుల నుండి అధికంగా రావడంతో రైతులు, గ్రామ ప్రజలు చేసి ఆచర్య పోతున్నారు. వర్షాకాలం అధికంగా పడితే ఇదే విదంగా ప్రతి ఏటా బోరు నుండి నీరు ఉలికి పడుతుందని అన్నారు.



పెద్దేముల్ మండల తట్టెపల్లి రైతు పోలంలో వేసిన బోరు నుండి ఉప్పొంగి పోతున్న నీరు



బోరు నుండి నీరు పొంగి పోతుందని చూయిస్తున్న రైతులు



వాగుల్లోకి పోతున్న బోరు నీరు

## విద్యుత్ శాఖలో కరెంట్ కంటే..

# కరెప్షన్ ఎక్కువ!

***మొదటిపేజీ తరువాయి...*** కొత్త ఇల్లు కట్టిన వారు, వెంచర్ యజమానులు, రిసార్ట్స్ నిర్వహకులు ఎవరైనా విద్యుత్ కనెక్షన్ కావాలంటే ముందుగా అడిగేది ఫీజు కాదు, ఫిక్సడ్ రేట్, 3-ఫేజ్ లైన్ వేయాలంటే, మీటర్ త్వరగా ఇవ్వాలంటే, పోల్ వేయించాలంటే, పోల్స్ మార్చాలంటే ప్రతి దానికి ప్రత్యేక రేట్లు కేటాయించారని ప్రచారం జరుగుతుంది. దీంతో పనికి ఒక రేటు కేటాయించడంతో అధికారుల తీరుపై పలువురు మండిపడుతున్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అదించడంతో పాటు సరైన విధంగా సర్వీస్ ఇవ్వాల్సిన అధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా కొందరు అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడడంతో స్థానికుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**రాజ్యామేలుతున్న కాంట్రాక్టర్లు**

వికారాబాద్ విద్యుత్ కార్యాలయంలో కొందరు కాంట్రాక్టర్లు రాజ్యమేలుతున్నారు. ఇందులో కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నట్లు సమాచారం. ఫామ్ హౌజ్‌లకు, వెంచర్లకు పోల్స్ వేయించాలంటే ప్రభుత్వ రే టు కంటే మూడు నాల్గింతలు ఎక్కువ కాంట్రాక్టర్లు వసూళ్లు స్తున్నట్లు తెలుస్తుంది. ఈ అక్రమ వసూళ్లులో టేబుల్స్ వైజ్‌గా అధికారులకు పర్సంటేజ్‌లు ఇవ్వాల్సి ఉంటుందని అదేవిధంగా టెండర్లు కూడా ముందే ఫిక్స్ చేసి అనుకున్న వాళ్లకే కాంట్రాక్టులు కేటాయించే ఆట కొనసాగుతుందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించడంతో వీరి తీరు పట్ల సామాన్య ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# చినుకు పడితే ప్రజలకు వణుకే...



***మొదటిపేజీ తరువాయి...*** నిత్యం వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్న ఈ రోడ్డు నిర్మాణంపై పట్టించుకునే నాథుడే కరువయ్యారని, 2019లో ఆ నాటి పాలక వర్గం బండి గార్డెన్ రోడ్డు అభివృద్ధి పనులకు 2 కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ కౌన్సిల్లో తీర్మానం చేసి డీపీఆర్ తో ప్రణాళిక రూపొందించినప్పటికి అది కాస్తా నిధుల కొరత, పలు కారణాల చేత ఆ పనులు ముందుకు సాగలేదు. పాలకవర్గం పదవి కాలం ముగిసినా నేటి వరకు రహదారి పనులకు మోక్షం లభించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో అనేక రోడ్లు అభివృద్ధి చెందుతున్న బండి గార్డెన్ రోడ్డుకు అడ్డంకులు తప్పడం లేదని,వర్షం పడిందంటే చాలు వరద నీరు ప్రవహించి రోడ్డు కాస్తా చెరువులను తలపిస్తాయని,ఇప్పటికైన అధికారులు సమస్యను గుర్తించి బండి గార్డెన్ రహదారి సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





నాగారం మున్సిపాలిటీ ఓల్డ్ విలేజ్ రోడ్డులోని రవి ఆధ్వర్యంలో ప్రారంభించబడిన జై భవాని వాటర్ డిజిటల్ ప్లాంట్ ని శుక్రవారం మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ ప్రారంభించారు. ఈ ప్లాంట్ యొక్క ప్రత్యేకతలు.. యూపీఐ పేమెంట్స్ ద్వారా గాని, కాయిన్ బాక్స్ ద్వారా గాని త్వరగా నీటిని ఆటోమేటిక్గా నింపడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఒక వినూత్న ఐడియాతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన రవీని ప్రత్యేకంగా అభినందిస్తూ స్థానిక యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.... **కీసర,మేజర్ న్యూస్:**

# జర్నలిస్టు వర్గాల ఏకతా శక్తిని చాటి చెప్పే 26న మహాసభను విజయవంతం చేయండి

## "జర్నలిస్టుల మిత్రులారా, టిడబ్ల్యూ జెఎఫ్ మహాసభకు సిద్ధం అవ్వండి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) 3వ మహాసభ ఈ నెల 26న ఘనంగా నిర్వహించబడనుంది. శుభం కన్వెన్షన్, కందుకూరులో జరగబోయే ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ప్రతినిధులు, సభ్యులు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా మూడవ మహాసభల గురించి జిల్లా నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, వృత్తి గౌరవం కాపాడటానికి, ఐక్యతతో ముందుకు సాగడమే లక్ష్యమని పేర్కొన్నారు. 3వ మహాసభలో ముఖ్యాంశాలపై చర్చ జరగనుంది. రాష్ట్ర స్థాయి నిర్ణయాలు తీసుకుని జర్నలిస్టుల హక్కుల కోసం కఠినమైన ఉద్యమాలు చేపట్టాలని సంకల్పించారు. జర్నలిస్టు వర్గాల ఏకతా శక్తిని చాటిచెప్పే ఈ మహాసభలో, రాష్ట్ర నాయకత్వంతో పాటు ప్రతి జిల్లా నుంచి వచ్చిన ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. టి డబ్ల్యూ జే ఎఫ్ సభ్యులు అందరూ తప్పక హాజరై మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు.

జర్నలిస్టుల భవిష్యత్తు కోసం, వృత్తి గౌరవం కోసం జరిగే ఈ మహాసభ అందరి పాల్గొనికతో చారిత్రాత్మకంగా నిలవనుంది, టి డబ్ల్యూ జే ఎఫ్ చైర్మన్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. అనంతరం యూనియన్ సీనియర్ జర్నలిస్టుల తో పాటు సభ్యులందరి కలిసి జిల్లా మూడు మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

- మాడ్గులలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో అధికారులు, విద్యార్థుల మానవహారం
- వనమహోత్సవంలో భాగంగా పొలం గట్ల వెంట టేకు మొక్కలు నాటిన విద్యార్థులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): మానవాళి మనుగడకు మూలాధారమైన మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు ఉద్యమంగా చేపట్టాలని మాడ్గుల ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, ఏపిఓ నర్సింగ్, పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి మండల కేంద్రంలోని గ్రామపంచాయతి ఎదుట ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం భావితరాల మనుగడను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమ ప్రాముఖ్యతను వేజన్న వివరించారు. అనంతరం మండల కేంద్రం సమీపంలోని పొలం గట్ల వెంట మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం క్షేత్రసహాయకుడు ముద్దం కృష్ణగౌడ్, ఉపాధిహామి కూలీలు, వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ విస్తరణాధికారి రాజేష్‌నాయక్, టిఎస్ యూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు దేవయ్య, జడ్‌పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు పంచాయతి కార్మికులు, ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 323లో గల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య.**

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 19 ) : తుర్కయంజాల్ రెవిన్యూ సర్వే నెంబర్ 323 లో గల ప్రభుత్వ భూమిని స్వాదినం చేసుకోని పేదలకు ఇళ్ల స్థలాలు పంచాలని శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్‌ఓ) సంగీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ రెవిన్యూ రికార్డు ప్రకారం సర్వే నెంబర్ 323లో 55 ఎకరాలు ఉందని అందులో 35 ఎకరాలు పూర్తిగా ప్రభుత్వ భూమిగా ఉండంగా, 20 ఎకరాల భూమి స్వతంత్ర సమరయోధులు మాజీ సైనికుల పేరుతో కేటాయించారని రెవెన్యూ అధికారులు రిపోర్టులో చెప్పడం జరుగుతుందని అన్నారు. 323/1 క్రింద ఉన్న ప్రభుత్వ భూమి 35 ఎకరాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని, అసిస్మెంట్ చేసిన ప్రభుత్వ భూమిని చట్టబద్ధంగా మార్పిడి జరగకపోతే పి ఓ టి చట్టం కింద ప్రభుత్వం స్వాధీనం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్రజలకు అమ్మడం వలన కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే 323 లో గల ప్రభుత్వ భూమిని స్వాదినం చేసుకోని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శివకుమార్ గౌడ్, కాటంరాజు గౌడ్, నాగేశ్వర్, శివ ప్రసాద్, సుందరమ్మ, నీలా, గువ్వల రాజు, దేవ నాయక్, కొట్యా నాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీడీవో కార్యాలయం సబార్డీనేటర్ అనారోగ్యంతో మృతి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్):

కందుకూరు మండలం పరిషత్ కార్యాలయం ఆఫీస్ సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కడారి బాబు ఆనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న బాబు శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చికిత్స పొందుతున్న మహిళకు ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆపన్న హస్తం అందించారు. కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన దేరంగుల కిష్టమ్మ అనారోగ్యంతో భాధపడుతుంది. చికిత్స చేయించుకునే స్థోమత లేకపోవడంతో స్థానిక మాజీ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్ సహకారంతో ఎమ్మెల్యేను కలిసారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధినుండి నిమ్స్ ఆసుపత్రి ద్వారా మంజూరైనా రూ. 2 లక్షల రూపాయల ఎల్‌ఓసీ ( లెటర్ ఆఫ్ క్రెడిట్)ని చికిత్స చేయించుకునేందుకు బాధితురాలి భర్త రాములుకు శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా సబితారెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# తాగునీటిని సరఫరా చేయాలి

**జిల్లా సీఈవో కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేత**



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : మండల పరిధిలోని లింగంపల్లి గేట్ వద్ద ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు మంచినీటి సరఫరా చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో లబ్దిదారులు జిల్లా సీఈవో కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, లబ్దిదారులు మాట్లాడుతూ.. గత రెండు నెలల నుండి డబుల్ ఇళ్లలో నివాసం ఉంటున్నామని, తాగడానికి మంచినీరు లేక నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. దయచేసి అధికారులు స్పందించి డబుల్ ఇళ్లకు మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాళ్ల జంగయ్య, నాయకులు అశోక్, డబుల్ ఇళ్ల లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

# పనుల్లో నాణ్యత ముఖ్యం...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): అభివృద్ధి పనుల్లో నాణ్యత ముఖ్యం అని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో బీరప్ప స్వామి గుడి ఎదురుగా ల్యాంకో హిల్స్ వేళ్లే దారిలో రోడ్డు పనులు ప్రారంభం అయిన సందర్భంగా పనులను శుక్రవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండ కళ్ల నరేందర్‌రెడ్డి పాల్గొని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీరామ్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు కె.వసురంకు సన్మానం



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)**: ప్రాతామికొన్నత పాఠశాల దోర్నాలపల్లి లో పనిచేసి పదోన్నతి పొంది వేరే పాఠశాలకు బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయుడు. కె.వసురం ను ఘనంగా సన్మానించిన మండల విద్యాదికారి ఈ.వెంకట్, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్.ఉపాధ్యాయులు శివ,మల్లేష్.సీఆర్ పీ వెంకటేష్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గోనడం జరిగింది.పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వసురాం పాఠశాల విద్యార్థుల కోసం రూ.4000/-విలువచేసే ఆట వస్తువులు అందించడం జరిగింది.

# ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని గ్రామస్తులు ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)**:
ప్రాతమిక, ఉన్నత పాఠశాలలు బొంపల్లిలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని ఉపాధ్యాయ బృందంను గ్రామస్తులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా, మండల విద్యాధికారి వెంకట్, ప్రాతమిక పాఠశాల ప్రాధానోపాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయులు ప్రవీణ్, విజయ్ సాయి, ముత్యప్పా,క్యాయుమ్, అనంత్తయ్య, నరేందర్, మాధురి, రుక్మిణి,స్వప్న, వెంకటయ్య,జారిన బేగం, సీఆర్ పీ వెంకటేష్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ పికలి బాయ్, నసీమ,మాజి ఎంపీటీసీ,ఆర్. రాములు, అనంతయ్య, వెంకటయ్య, బోయిని శేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయినాపూర్ గ్రామంలో స్వచ్ భరత్ కార్యక్రమం

● దోమ బీజేపీ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)**:
దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో స్వచ్ భరత్ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం నుండి మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శా జన్మదినం వరకు 15 రోజులకి సేవపక్షం పేరున బీజేపీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు అయినాపూర్ గ్రామం రామలింగేశ్వరా స్వామి ఆలయం దగ్గర గుడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సేవపక్షం మండల కో కన్వీనర్ ఇలావోణీ శివ కుమార్,మండల జనరల్ సెక్రెటరీ ప్యాట అశోక్ కుమార్,ఉపాధ్యక్షులు బోయిని చిన్న బాబు, సత్యం, దస్తయ్య, శేఖర్, తదితరులు పాల్గొనటం జరిగింది.

# పక్కా ప్రణాళికతోనే అభివృద్ధికి అడుగులు....

- ఒక మార్పు
- అభివృద్ధికి మలుపు
- 100 రోజుల కార్యాచరణతో అమలైన పనులు
- ప్రభుత్వ పథకాల అమలు
- పారిశుద్ధ్యం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన సదస్సులు.
- తడి,పొడి చెత్త వేరు చేయుట
- వీధి కుక్కల నియంత్రణకు చర్యలు
- దోమల నివారణకు కుంటలలో, చెరువులలో ఆయిల్ బాల్స్
- పీర్జాదిగూడ కార్పొరేషన్‌ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతా
- నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు





4వ వార్డు కూడలిలో నెలకొల్పిన చిత్రం



పార్కుల సుందరికరణ పనులు

**మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 19**:



పీర్జాదిగూడ నగర కమిషనర్ టిఎస్‌విఎన్ త్రిలేశ్వర్ రావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణను పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో రూపొందించిన పక్కా ప్రణాళిక పనులలో భాగంగా అనేక అభివృద్ధి, పారిశుద్ధ్యం, మహిళా శక్తివంతం, సురక్షిత తాగునీటి పనులు విజయవంతంగా పూర్తయినట్లు నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ నగరపాలక సంస్థ సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. నగరంలోని పలు డివిజన్లలో ఓపెన్ నాల ,డ్రైనేజ్ క్లీనింగ్ చేయడం, గుంతలు పూడ్చి రోడ్ల మరమ్మత్తు సానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలతో పాటు 31,118 కుటుంబాలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామని కమిషనర్ తెలిపారు. స్థానిక మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పౌర భాగస్వా మ్యాన్ని పెంపొధించడమే కాకుండా వీధి కుక్కల నియంత్రణలో భాగంగా 120 వీధి కుక్కలకు ఏబీసీ శస్త్రచికిత్సలు చేపట్టి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణ వంటికార్య క్రమాలు, చెరువులలో ,కుంటలలో ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణ చర్యలు,వివిధ పాఠశాలల విద్యార్థులకు డంప్‌యార్డు, ప్రాసెసింగ్ ప్లాంట్ల సందర్శనలు నిర్వహించి వ్యర్థాల వేరు చేయడంపై శిక్షణ ఇవ్వడం, మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తడి చెత్తతో కంపోస్టు తయారు చేయడం కోసం కంపోస్టర్ యంత్రాలపై విద్యార్థులకు అవగాహన సదస్సులను నిర్వహించామని పేర్కొన్నారు.

**పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం**

6 పాఠశాలలో 1500 మంది విద్యార్థులతో సృజనాత్మక పోటీలు నిర్వహణ,అలాగే 10 పబ్లిక్ టాయిలెట్లను పర్యవేక్షించి,రోడ్ల పక్కన ఉన్న పొదలను తొలగించి మొక్కలను నాటడమే కాకుండా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య సేవలతో పాటు ప్రజలకు సురక్షిత తాగునీటి సదుపాయాల కొరకు 8 ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి, 26 వార్డుల్లో క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

**మహిళా శక్తివంతం......**

మహిళా సంఘాలను ప్రోత్సహించే క్రమంలో 8.08 కోట్లు బ్యాంక్ లింకేజ్ కల్పించారు. కొత్తగా 6 సంఘాలను 33 మహిళలలతో స్థాపించి, నైపుణ్య శిక్షణ తరగతులు అందించి అదనంగా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ మేళా విజయవంతంగా పూర్తి చేయడంతో ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని కమిషనర్ తెలిపారు.అదేవిదంగా 19వ వార్డులో పిల్లల వినోదం కోసం బట్టర్‌ఫ్లై పార్క్ అభివృద్ధి తో పాటుగా పర్వతపూర్ 4 వ వార్డులో రోడ్ జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు, రానున్న రోజుల్లో ప్రజల సహాయ సహాకారాలతో పీర్జాదిగూడ నగర పాలక సంస్థను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తానని నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు.





మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)**: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పుట్టాపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల నిర్మాణానికి సంబంధించిన నిధులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

# రావిర్యాల బ్రిడ్జికి మోక్షం

▶▶ 3 కోట్ల 50 లక్ష ల రూపాయలతో నిధులు మంజూరు

▶▶ షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

▶▶ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు గ్రామస్థుల సన్మానం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:19): గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గుఱ్ఱం పల్లి నుండి రావిర్యాల. వాగు పై బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వేంద్రం పల్లి రాజు కృషి వల్లనే బ్రిడ్జి మంజూరు అయిందని ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న ఎన్నో సార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి కొందుర్గు మండలానికి, చౌదరి గూడెం మండ లానికి నిధులు మంజూరు చేశారని ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నేను చౌదరి గూడెం మండలానికి వస్తె చాలు గుఱ్ఱం పల్లి, రావి ర్యాల, కసులాబద్, ఎది ర, పిర్జాపుర్ తదితర గ్రామాలకు చెందిన వారు పదే పదె నన్ను వారి బాధలను విన్నవిం చే వారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే ను గ్రామస్థుల సన్మానం:మాగ్రామ వాగు పై బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు ఘనంగా సన్మానం చేశారు. రాజు మాట్లాడుతూ గ్రామములో పాఠశాల భవనం, ఆయా కాలనీలలో సి సి రోడ్డు తో పాటు డ్రైనేజీ లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివకుమార్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు భాస్కర్, రామకృష్ణ, నిలయ్య, చెంద్రయ్య, జంగయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వీరన్న, బద్రప్ప, గోటు ర్ సుధాకర్ రెడ్డి, యాదయ్య, జి. నర్సింలు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం - పాల్గొన్న జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి

యాచారం, మేజ న్యూస్ (సెప్టెంబరు 19 ): గ్రామీణ ప్రాంతాలు పారిశుద్ధం దిశగా అడుగులు వేయాలని స్వచ్ఛతా హి సేవ ప్రచార కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి అన్నారు. త్రాగు నీరు, పారిశుధ్య విభాగం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, ఎంపీడిఓ రాధా రాణితో కలిసి యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌదర్ పల్లి గ్రామం పర్యటించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, గ్రామాల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాల వల్ల ఎన్నో వ్యాధులు సంభావిస్తున్నాయని, వీటి నిర్మూలన పై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు పారిశుద్ధ నిర్మూలన పై అవగాహన కలిపించాలని, అందుకోసం విద్యార్థులు మంచి నీరు వాడకం, పారిశుద్ధము పై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,ప్లాస్టిక్ వాడకం వల్ల దీర్ఘ కాల ప్రాణాంతక వ్యాధులు సంభావిస్తున్నా, ప్లాస్టిక్ వాడకం ఆగడం లేదని, ప్లాస్టిక్ పేపర్ ప్లేట్స్, గ్లాసులు ఒకటి కాదు ప్రజలు వాడే ప్రతిదీ ప్లాస్టిక్ తో సంబంధం లేకుండా ఏ ఒక్క పని చేయడం లేదు అని, గ్రామాల్లో సైతం ఈ ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయిందని అన్నారు. గ్రామాల్లో పూర్వం సహజంగా



అందుబాటులో ఉన్న ప్రతి వస్తువు, నేడు దొరుకుతున్నా వాడటం లేదని, మట్టి పాత్రలు, సంచులు ఇలా అన్ని సహజంగా ఉన్నా వాడకంలో అలసత్వం వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు అవగాహన తెచ్చుకొని ఆచరణలో సాధ్యం అయ్యేలా చేయాలని తెలిపారు.అనంతరం చౌదరిపల్లి రైతులను కలిసి ఉపాధి హామీ ద్వార హార్టీ కల్చర్ మొక్కల పెంపకం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఈసీ శివ శంకర్ రెడ్డి, టీ ఎ రాజు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లి 100 ఫీట్ల రోడ్డుకి మోక్షం ఎన్నడో?

గ్రామస్తులు ప్రతినిత్యం ప్రమాదాల బారిన పడుతున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బ్యాగరీ విష్ణ వర్ధన్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన 100 ఫీట్ల రోడ్డు పనులు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బ్యాగరి విష్ణువర్ధన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: గత 20 సంవత్సరాల నుండి వట్టి నాగులపల్లి 100 ఫీట్ల రోడ్డు పనులు నత్తనడకన నడుస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ రోడ్డు మార్గం గుంతల కారణంగా ప్రమాదంలో ఎంతోమంది గాయాలు పాలు అవుతున్నారని కొంతమంది మృతి చెందారన్నారు. సమస్య ఇంత జటిలంగా ఉన్నప్పటికీ రోడ్డు సమస్యను మాత్రం అధికారులు స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించడం లేదని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒకవైపు రోడ్డు పనులను తాము దగ్గరుండి చేయించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామస్తులు అందరూ ఈ రోడ్డు కారణంగా ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. ఇంకా ఎన్నిరోజులు రోడ్డు సమస్యను ఎదుర్కోవాలని ప్రశ్నించారు? ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వట్టినాగులపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించాలని హెచ్చరించారు. లేనియెడల రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్యాగరీ విష్ణు, శ్రీకాంత్ రెడ్డి ,బక్కని సాయి, ఎరుకలి కృష్ణ, హనుమాన్ ,గబ్బర్ సింగ్ ,శేఖర్ ,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బాలాపూర్ స్మశాన వాటికలో పర్యటించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ స్మశాన వాటికలను మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శుక్రవారం పర్యటించారు. గతంలో కౌన్సిల్‌లో ఆమోదం పొందిన తీర్మానాల ప్రకారం చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి, ఇంకా పూర్తికాని పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం సక్రమంగా ఉండేలా పరిశీలించి, అక్కడ గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా పరిసరాల్లో పెరిగిన చెట్లను, మాలిన్యాన్ని శుభ్రం చేయించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే మిగిలిపోయిన సీసీ రోడ్డు



పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19)ః చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దయానందం(హిందీ) ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు లీలారాణి మాట్లాడుతూ.... విద్యార్థులు హిందీ పీరియడ్‌లో విద్యార్థులందరూ హిందీ భాషలోనే మాట్లాడేలా చూడాలని, విద్యార్థులకు హిందీ ప్రాధాన్యత వివరించారు. ఈకార్యక్రమంలో సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతంగా ముగిసినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా లకు మధుమేహ, రక్తపోటు, క్యాన్సర్, టిబి, దంత, కంటి, మాతాశిశు సంరక్షణ, రక్తహీనత లపై వైద్యులు మైమున బేగం, మంజులదేవి లు అవగాహన కల్పించారు. శిబిరంలో 241 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆమని, శ్రీజ, ఆదిత్య, గాయత్రి, ప్రతిష్, అతుల్ దాస్, ఖురేషి, జయశ్రీ, రచన సింగ్, విజయ లక్ష్మి, ఎం పి హెచ్ ఓ తిరుపతి రెడ్డి, హెచ్ఈఓ లు రవి కుమార్ , చంద్ర శేఖర్ ఆప్థలమిక్, చంద్ర శేఖర్ రెడ్డి, డిపిఎమ్ఓ నాగేశ్వరి, సూపర్వైజర్లు యేసు మణి, సునీత, అలివేలు, వేణు, శ్రీను, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

▶▶ బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు

▶▶ జెండా ఊపి బస్సును ప్రారంభించిన అందేలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు చేయాల్సింది చాలా ఉందని, ఇది ప్రారంభం మాత్రమేనని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం అయ్యాయని, దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం అందేలా శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సుకు డ్రైవర్, కండక్టర్, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ. సమస్యలను విన్నప్పుడు స్పందించడమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలు గత ఆరు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం తన కర్తవ్యం అని అన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని గ్రామ అభివృద్ధి కోసం చాలా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోగల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ. ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందేలా శ్రీరాములుకి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన నిరంతర కృషి, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత కలంగా నేడు సుల్తాన్ పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్య క్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీని యర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య, సుల్తాన్ పూర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు మాధవ రెడ్డి వర్ధంతి

● మాధవ రెడ్డి త్యాగాలు ఆదర్శం

● కాంగ్రెస్ నేతల నివాళులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు సింగిరెడ్డి మాధవ రెడ్డి గారి 16వ వర్ధంతి వేడుకలు ఈరోజు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి మాధవరెడ్డి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

మాధవ రెడ్డి విగ్రహానికి నేతలు, కార్యకర్తలు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్లు ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాక్మీ శంకర్ గౌడ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



నాయకులు మాట్లాడుతూ మాధవ రెడ్డి ప్రజాసేవలో చూపిన తపన, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ హితం కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, రాబోయే తరాలు ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.




# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన పీర్జాదిగూడ నగర కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు...





**మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 19:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను నగర కమీషనర్ టి.ఎస్.వి.ఎన్ త్రిల్లేశ్వర్ రావు సిబ్బందితో కలిసి శుక్రవారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ లబ్దిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసుకోవాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగపర్చుకొని సొంతింటి కలను సహకారం చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై పర్యవేక్షణ పూర్తి అయ్యే వరకు నాణ్యత ప్రమాణాలు పాటించాలనిపేర్కొన్నారు. అనంతరం మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వాస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కమీషనర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను నిర్ధారించుటకు ఈ కార్యక్రమంచాల దోహద పడుతుందని అన్ని రకాల విభాగాల వైద్యులచే పలు రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. 15 రోజుల పాటు నిర్వహించే స్వాస్ నారీ సశక్తి పరివార్ అభియాన్ క్యాంప్‌లు ఉంటాయని వీటిని మహిళలు సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాదికారి ఉమాగౌరి, ఈ.ఎన్.టి డాక్టర్ వినీల,యూపిహెచ్ సీ డాక్టర్ ప్రవీణ,మేనేజర్ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన ఆనంద్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):**
హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజాపాలనను గాలికి వదిలేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో కక్షపూరిత రాజకీయాలకు పూనుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులపైన అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందనే విషయంతో పాటు పలు ముఖ్యమైన విషయాలను కేటీఆర్‌తో చర్చించిన మెతుకు ఆనంద్ తెలిపారు.

అనంతరం కేటీఆర్ స్పందిస్తూ ప్రతిపక్షంలో ఉండి కూడా నిరంతరం నియోజక వర్గంలో పర్యటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆనంద్ ఉన్నత విద్యావంతుడై సుఖమయ జీవనం సాగించే అవకాశం ఉన్నప్పటికీ ప్రజా సేవ మీద మమకారంతో ప్రజల కోసం శ్రమటోర్చి కష్టపడుతున్న వ్యక్తి అని కొనియాడారు. వికారాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌లో ఎప్పటికప్పుడు కొత్త నాయకులను తయారు చేసుకుంటూ సమన్వయంతో ముందుకెళ్తున్న నాయకుడు ఆనంద్ ముందుకు సాగుతున్నట్లు కేటీఆర్ అభినందించారు.



## ఖో-ఖోలో అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు కాంస్య పతాకం




**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):**
వికారాబాద్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలలో అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు అండర్ 14 ఖో-ఖో, అండర్ 17 ఖో-ఖోలో కాంస్య పతకాన్ని సాదించారు. అదేవిధంగా అండర్ 14 వాలీబాల్‌లో కాంస్య పతకాన్ని, అండర్ 17 వాలీబాల్ లో రజత పతకాన్ని సాధించారు. విద్యార్థుల ఉత్తమ ప్రతిభను చూసి ప్రిన్సిపల్ రమాదేవి వారిని అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భాగ్య,భాను తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు




**యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 19)** కేజీబీవీలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రత్యేకంగా రంగు రంగు పూలను తీసుకువచ్చి బతుకమ్మలను తయారు చేసి,నృత్యాలు చేస్తూ.. పాటలు పాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో కనిపించారు.బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి చిహ్నం అని,ఈ సందర్భంగా విద్యార్థులందరికీ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.



## పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు




**బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించుకుంటున్న విద్యార్థులు**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):**
ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వడంతో కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. నేటి సమాజంలో తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను గురించి విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలను ఏర్పాటు చేసి సాంప్రదాయమైన దుస్తులను ధరించి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సౌమ్య రెడ్డి, కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, అర్చన, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటగిరీల వారీగా ఓటర్ల వివరాలను ఈనెల 24 లోపు నివేదికలు అందజేస్తాం...

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):** కేటగిరీల వారిగా ఓటర్ల వివరాలను సెప్టెంబర్ 24లోపు నివేదికలను సమర్పిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం ఓటరు జాబితా కేటగిరీలపై చేపట్టాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తాసిల్దార్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ పలు సూచన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియపై, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, కేటగిరీల వారిగా



చేపడుతున్న అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్‌లకు వివరించారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకొని 2025 వరకు నాలుగు కేటగిరీలుగా డేటాను పూర్తి చేసేందుకు పనులు చేపట్టడం జరిగిందని గడువులోగా పూర్తి సమాచారాన్ని కేటగిరీల వారిగా సమాచారాన్ని రూపొందించి 2026 ఎస్ఐఆర్‌కు సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ మంగీలాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తాసిల్దార్లు లక్ష్మీనారాయణ, రవీందర్‌లు పాల్గొన్నారు.

# బిజెఎంసిలోని శునకాలకు రాబిస్ వ్యాక్సిన్ టీకాలను చేయించిన :కమిషనర్ శరత్ చంద్ర




**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)**
కమిషనర్ – డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా. రాబిస్ ఫ్రీ తెలంగాణగా తీర్చిదిద్దుటకు కార్పొరేషన్ పరిధిలోని కుక్కలకు రాబిస్ వ్యాక్సినేషన్ వివిధ వ్యాధుల నివారణకు బ్లూ క్రాస్ సంస్థ వైద్యులు టీకాలను ఇచ్చారు. ఈ మేరకు కమిషనర్ మాట్లాడుతూ. కార్పొరేషన్ ప్రజలు శునకాల నుండి వచ్చే లాలాజలం కారణంగా రాబిస్ బారిన పడకుండా. రాబిస్ వ్యాక్సినేషన్ టీకా లను శునకాలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభు త్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. చాలామంది తమ శునకాలకు వ్యాక్సినేషన్ చేయించుకున్నారని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బ్లూ క్రాస్ సంస్థ వైద్యులు, మున్సిపల్ కమిషనర్ బి శరత్ చంద్ర. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ పర్వతాలు, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి కార్యాలయ సిబ్బంది వివిధ కాలనీల కుక్కల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో భారీగా కల్తీ అల్లం తయారీ గుట్టు రట్టు...

- 196కిలోల పేస్ట్ స్వాధీనం
- ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు
- టాస్క్ పోర్స్ దాడులతో వెలుగులోకి

**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):**

తాండూరు పట్టణంలో కల్తీ అల్లం తయారీ, అమ్మకాలను జిల్లా టాస్క్ పోర్స్ పోలీస్‌లు గుట్టు రట్టు చేశారు. కల్తీ అల్లం సరఫరా, అమ్మకాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి 196కిలోల కల్తీ పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబందించిన వివరాలను శుక్రవారం నాడు జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ పోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా టీమ్ తాండూరులో దాడులు చేశారు. పట్టణంలోని మర్రి చెట్టు దగ్గరలో ఉన్న మణికంఠ కిరాణా షాఫ్‌లో తనిఖీలు చేయగా కల్తీ



కల్తీ అల్లంను స్వాధీనం చేసుకున్న దృశ్యం.

అల్లం పేస్ట్ దొరికింది యజమాని వీరన్నను విచారించగా ఈ పేస్ట్ ను హైదరాబాద్ లోని ఆఫిస్ నగర్‌కు చెందిన ఇమ్రాన్ సలీమ్ నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని కల్తీ పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. కల్తీ అల్లంతో పాటు కుళ్ళి పోహిన ఉల్లి పాయలు కూడా స్వాధీనం చేసుకొని తాండూరు టౌన్ పోలీస్‌లకు అప్పగించారు.

# దాసర్లపల్లి గ్రామ పంచాయతీ కారోబార్ తొలగింపు


కారోబార్‌ను తొలగించడానికి తీర్మాణం అందిస్తున్న గ్రామ ప్రజలు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19):** మండలంలోని దాసర్లపల్లి గ్రామపంచాయతీ కారోబార్‌ను తొలగించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి లావణ్య అధ్యతన నిర్వహించిన గ్రామసభలోపాల్గొన్న గ్రామ ప్రత్యేక అధికారి భావన పాల్గొన్నారు. కారోబార్ అనేక ఆరోపణలు రావడంతో సుమారు 150 మంది గ్రామ ప్రజలు చర్చించి ఏకగ్రీవంతో కారోబార్ మహేష్‌ను తొలగించాలని తీర్మాణించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్,కె.శివశంకర్, రాములు, జంగయ్య, కృష్ణ, యాదయ్య, నర్సింహ,టి.నర్సింహ, మల్లేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ

**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19):**
మండల కేంద్రంలోని జీఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన చాకలి లక్ష్మీ, టేకులపల్లి గ్రామానికి చెందిన డి జ్యోతిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

అలాగే దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపూర్ మండలానికి చెందిన ఏ కురుమన్నకు 2లక్షలు, చిన్న చింతకుంట మండలానికి చెందిన కె రాములుకు 1లక్ష10వేల ఎల్ఓసీలను అందజేశారు. అనంతరం మండల కేంద్రం శివారులో ఉన్న హజ్రత్ షాలీబాబ, రహమతుల్లా హలై దర్గా గందోత్సవం ఉత్సవాలకు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరయ్యారు.

ముత్తవలీ షేక్ ఉమ్మర్ కుమారులు మహ్మద్ నవాజ్, మహ్మద్ రియాజ్, మహ్మద్ ఫయాజ్ గార్ల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మహ్మద్ శుకూర్, అక్బర్, షాలీ, మూసా, కొందుర్గు మజీద్ కమిటి సదర్ మహ్మద్ షర్పుద్దీన్, మహ్మద్ నసిరోద్దిన్, మహ్మద్ హస్నోద్దిన్, మహ్మద్ ఇఫ్తెకార్ ఖురేషి, మహ్మద్ నూర్, సయ్యద్ సాధిక్, బాబర్‌ఖాన్, వివిధ పార్టీల నాయకులు రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి,


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి.

రఘు, ముబారాక్‌ఖాన్, ఇబ్రాహీం, రాజా రామేశ్వర్‌రెడ్డి, బాబురావు, నర్సింలు, వెంకటేష్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, లింగం గౌడ్, కలాం, వెంకట్, చెన్నారెడ్డి, శ్రీనివాస్, రవీందర్ గౌడ్, అలీం, యాదయ్య, వేణు యాదవ్, రవి గౌడ్, కృష్ణ, శివకుమార్, రాంరెడ్డి, నగేష్, రాజు, పెర్మల్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.


దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

# రాజీవ్ గృహకల్ప సమస్యలపై కమిషనర్‌కు సిపిఎం వినతిపత్రం




**షాంట్కేనర్ రూరల్, మెజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) :** రాజీవ్ గృహకల్ప కాలనీ లోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా గాంధీ విగ్రహాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడను తొలగించి, కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకుడు చింతల యాదయ్య, పార్టీ మండల కార్యదర్శి ఎన్.సబిత, మండల కమిటీ సభ్యురాలు జి.నాగమణి పాల్గొన్నారు. వారు కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ప్రధాన కూడలిలో విగ్రహాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడ వాహనదారులకు తీవ్రంగా ఇబ్బందులు కలిగిస్తోంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రజలకు భద్రతా సమస్యలు కూడా తలెత్తుతున్నాయి అని పేర్కొన్నారు.

అలాగే కాలనీలో వీధి దీపాల కొరత కారణంగా రాత్రి సమయంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు అని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో ప్రత్యక్షంగా సందర్శించి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అంగనవాడీ నేతల ముందస్తు అరెస్ట్

- ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనపై సిఐటియు ఆగ్రహం
- "సమస్యలు చెప్పుకోవడం నేరమా?" - ఉన్నికృష్ణన్





**మేడ్చల్ జిల్లా ప్రతి నిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంగనవాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. శోభారాణి, మేడ్చల్ ప్రాజెక్ట్ నాయకులు ప్రజా భవన్‌లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి వెళుతుండగా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ చర్యను సిఐటియు జిల్లా కోశాధికారి కె. ఉన్నికృష్ణన్ ఘాటుగా ఖండించారు. ప్రజా సమస్యలు వినిపించడానికి వెళ్తున్న వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని ఆయన మండిపడ్డారు. "కార్మికులు తమ సమస్యలు చెప్పుకోవడం పాపమా? నేరమా? ప్రజాస్వామ్యం పేరుతో ఇలాంటి దమనకాండ ఎందుకు?" అంటూ ఆయన ప్రశ్నించారు. అంగనవాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపిస్తూ, యూనియన్లు మాత్రం ఈ వ్యవస్థను బలోపేతం చేయడానికే పోరాడుతున్నాయ ని ఆయన స్పష్టం చేశారు. అరెస్టయిన నేతలను వెంటనే విడుదల చేయాలని, ముందస్తు అరెస్టులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అంగనవాడీ టీచర్లు-హెల్పర్‌ల సమస్యలకు సమగ్ర పరిష్కారం చూపాలని, యూనియన్లతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. "ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని ఉన్నికృష్ణన్ హెచ్చరించారు.

# ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా!

- చీకటైతే సరి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం
- చెరువును తలపిస్తున్న మూడు చింతలపల్లి - ఉద్దమర్రి రోడ్డు

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):**



మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి దగ్గరలోనే ఉన్న ఉద్దెమర్రి ప్రధాన రోడ్డు వాహనదారులకు నరకయాతనగా మారింది. చీకటయ్యే సరికి ఆ రోడ్డు మీద ప్రయాణం అంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిందేనని వాహనదారులు వాపోతున్నారు.

శాలవానికుంట నుంచి నీళ్లు లీకై రోడ్డుపైకి చేరడంతో రహదారి చెరువును తలపిస్తుంది. దాంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఎప్పుడెప్పుడు ప్రమాదంలో చిక్కుకుంటామోనని భయపడుతున్నారు. కుంట నుంచి లీకవుతున్న నీరు రోడ్డు పరిస్థితిని మరింత దారుణంగా మార్చేస్తుందని వారు చెబుతున్నారు.

మూడుచింతలపల్లి కొత్త మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత అధికారులు గుంతలను పూడ్చినా, నాలుగు-ఐదు రోజులకే మళ్లీ అదే పరిస్థితి రావడం షరామామూలైపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏడాది సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా, సమస్యకు శాశ్వత పరిష్కారం రాకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలతో కలిసి సమన్వయం చేసి రోడ్డును శాశ్వతంగా బాగు చేయాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు...

## బహుమతుల అందజేత



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 19):** బీజేపీ సేవా పక్షంలో భాగంగా సెప్టెంబర్ 17న నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకుని చిర్యాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను కీసర మండల బిజేపీ పార్టీ అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి. శుక్రవారం జరిగిన ఈ పోటీలో విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్, హైదరాబాద్ విమోచన అంశం, డ్రాయింగ్ వంటి అంశాలను ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మాజీ ఎంపిపి, కంటెస్టెడ్ బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, భోగారం ఎంపిటిసి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన గూర్చి, ఆపరేషన్ సింధూర్ కు సంబదించి విద్యార్థులకి అవగాహన కల్పించేలా విద్యార్థులకు పోటీలు నిర్వహించడంపై బీజేపీ కీసర మండల అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ ని వారు ప్రత్యేకం అభినందించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బిక్షపతి, అనితలను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బోడ శ్రీనివాసరావు, దొబ్బల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకట్ రెడ్డి, అబ్రబోయిన నాగరాజు, సీనియర్ నాయకులు ఏలూరి సత్యనారాయణ, కోల మల్లేష్, రావుల ముత్యం, పొట్ట జంగయ్య, యంజాల రామకృష్ణ, పొట్ట ఆంజనేయులు, కానుకుంట కృష్ణారెడ్డి, రామిడి ప్రభాకర్ రెడ్డి, అరున్ కుమార్, బత్తుల కుమార్, కోల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

### తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 19)** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన ఇసాక్ పటేల్ కు రూ.60 వేల సీఎం సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కును తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అందించారు.గుండెపోటుతో అనారోగ్యం నేపథ్యంలో ఆసుపత్రిపాలై హైదరాబాద్ మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందిన ఇసాక్ పటేల్ కు మంజూరైన 60,000 చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి శుక్రవారం ఆయనకు అందించారు.ఆయన కుటుంబానికి అండగా నిలుస్తానని చెప్పారు.గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు సిద్దయ్య గౌడ్, సిహెచ్ శేఖర్ తదితరులు అయిందా ఉన్నారు.

## చెట్టుకొమ్మ విరిగిపడి చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



బషీరాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండగా విద్యార్థి సుశాంత్ పై చెట్టు కొమ్మ అకస్మాత్తుగా విరిగి తలపై పడి, తలకు గాయం కావడంతో హైదరాబాద్ లోని ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం విద్యార్థి కుటుంబ సభ్యులకు అందించారు. విద్యార్థి సుశాంత్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు.

## పరిశుభ్రత మన బాధ్యత - బిక్కునాథ్ నాయక్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) :** ప్రతి పౌరుడు పరిశుభ్రతను తన బాధ్యతగా భావించాలని, ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాల శుభ్రత అవసరమని బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గం సభ్యులు నానావత్ బిక్కునాథ్ నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఆన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో బీజేపీ సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్లు, కాలనీల పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. పౌరులలో పరిశుభ్రతపై అవగాహన కలిగించేందుకు నినాదాలు చేశారు. ఈ మేరకు బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛత అన్నదే ఆరోగ్య జీవనానికి మూలం అని అన్నారు. ప్రతి ఇంటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది అని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో జాతీయ గిరిజన రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ సుజాత నాయుడు, మాజీ కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, జిల్లా కన్వీనర్ గొంగళ్ళ రాజరమేష్, డిటీ నాయక్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు గిరి, ప్రధాన కార్యదర్శి కోన మల్లేష్, రేతి వెంకటేష్, గంజి వంశీ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుర్గామాత ఆగమన కార్యక్రమం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు (శనివారం) సాయంత్రం 6గంటలకు చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారి ఆగమన కార్యక్రమం ఎంబీఆర్ కన్వెన్షన్ ఆధ్వర్యంలో ఉంటుందని, మండలంలోని యువకులు, మహిళలు, పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. అదేవిధంగా ఈనెల 22నుంచి అక్టోబర్ 2వరకు రచ్చబండ దుర్గామాత అమ్మవారి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## భారత ఉపరాష్ట్రపతి పదవి బీసీలకు దక్కడం బీసీలకు లభించిన గౌరవం

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్**



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) భారత ఉపరాష్ట్రపతి పదవి బిసి కి దక్కడం దేశంలో బిసి లకు దక్కిన గౌరవం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ఉప రాష్ట్రపతి పదవి అనేది భారత ప్రభుత్వంలో రెండో అత్యున్నతమైన పదవి అని అన్నారు. భారత రాజ్యాంగం లోని 63వ అధికరణంలో ఉప రాష్ట్రపతి పదవి ప్రస్తావన ఉందన్నారు. అలాంటి గౌరవ ప్రధానమైన ఉపరాష్ట్రపతి పదవి బిసి సామాజికవర్గానికి కేటాయించినందుకు. భారత ప్రభుత్వానికి మరీ ముఖ్యంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ కి ప్రత్యేక కృతజ్ఞతలను బీసీల తరఫున తెలియజేస్తున్నామన్నారు. దేశ రాజకీయాలపై అపార అనుభవం క్రమశిక్షణ మరియు రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా గవర్నర్ గా సేవలందించిన వ్యక్తి రాధాకృష్ణన్. అలాంటి వ్యక్తి ఉపరాష్ట్రపతి పదికి వన్నె తెస్తారని పేర్కొన్నారు. వెనుకబడిన కులానికి చెందిన వ్యక్తి మరియు దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవి దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనాలు -వరి పొలాల సందర్శన...




యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : వరి కే ఎన్ ఎం 1638 ఫౌండేషన్ సీడ్ పంటల పరిశీలనలో భాగంగా మండల కేంద్రంలోని గన్ గల్, మొగుళ్ళ వంపు, యాచారం, నానక్ నగర్ గ్రామల్లో శాస్త్రవేత్త డా" వాణిశ్రీ, వ్యవసాయ అధికారి రవినాథ్ తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి, పంట సాగులో నాణ్యమైన విత్తనం పాత్రను గుర్తించి, వరి కే ఎన్ ఎం 1638 ఫౌండేషన్ ఇచ్చిన విత్తన పంటల పరిశీలనలో భాగంగా రైతులకు తగు సూచనలు ఇచ్చారు. పొట్ట దశలో ఉన్న వరి పొలం లో యూరియా వాడకూడదని, తాలు గింజలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. యూరియా అధిక మోతాదు లో వాడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగు గ్రామ పంచాయితీల ముట్టడిని విజయవంతం చేయండి - కాళ్ల జంగయ్య



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): పెన్షన్లు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం యాచారం లో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి, అధికారం చేపట్టి 22 నెలలు కావస్తున్నా, నేటికీ పెంచకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాలలో నిరసనలు చేపట్టి హెచ్చరించినా, ప్రభుత్వానికి చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రము లోని గ్రామపంచాయతీల ముందు వందలాదిమంది పెన్షన్ దారులతో గ్రామపంచాయతీ కార్యాలయాలు ముట్టడించాలని పిలుపునిచ్చారు.

## 10వ వార్డులో విధి లైట్లు ఏర్పాటు చెయ్యండి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:17): చౌదరి గూడెం లో నీ 10 వ వార్డులో నీ విద్యుత్ స్థంబాల కు విధిలైట్లను వేయాలని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నల్ల బగ్గారాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రోజు సంబంధిత కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్న నని ఆయన తెలిపారు. అలాగే ఆ రోడ్డు కూడా గత రెండు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా దని అందుకు మండల అధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా దసరా పండుగ విజయదశమి వస్తున్నది దానిని దృష్టిలో పెట్టుకొని వెంటనే వీధిదీపాలు వేయాలని ఆయన కోరారు.

### తుమ్మల పల్లిలో పదోన్నతి పొందిన జి. శంకర్‌కు ఘనంగా సన్మానం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:19):మండల పరిధిలోని తుమ్మల పల్లి లో నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. శంకర్ ను గురువారం నాడు పదోన్నతి పై వెళుతున్న ఆయనకు ఘనంగా సన్మానం చేసిన తుమ్మల పల్లి గ్రామస్తులు. తుమ్మల పల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా ఎచ్ ఎం గా యు పి ఎస్. పాఠశాలలో మంచిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎచ్ ఎం ను అకస్మాత్తుగా ఇక్కడి నుండి వికారాబాద్ జిల్లా కోస్ గి మండలం అకిపెట్ పాఠశాలకు పదోన్నతి పై వెళుతున్న ఎచ్ ఎం. శంకర్ కు ఈ రోజు తుమ్మల పల్లి గ్రామస్తులంతా గణ సన్మానము చేశారు. చౌదరి గూడెం మండలం ఎం. ఈ. ఓ. కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌదరి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సునీత, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత, ఆ గ్రామ వివిధ పార్టీల నాయకులు బంగారు రామచంద్రయ్య, బాంగారు రాములు, ఎం. ఏ హార్షద్. గొల్ల బాలయ్య, పిట్ట మాణిక్ రావు, అబ్దుల్ రజాక్, బంగారు పాపయ్య, బంగారు బాల మని, పిట్ట సుధాకర్, బాబా షరీఫ్, భాస్కర్ గౌడ్, రాఘవేందర్, డి. మధుసూధన్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు ఎచ్ ఎం. శంకర్ కు వీడ్కోలు పలికారు.

### చౌదరి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రత విజయవంతం





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:19): చౌదరి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులతో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ , ప్రధానోపాధ్యా. రాలు సునీతఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థుల వ్యాసరచన పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. %ఱ%. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ. హన్మంతు రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో నిధులు

**▶▶ తామే చేయించానని ఎమ్మెల్యే కాలె యాదయ్య గొప్పలు ▶▶ సొమ్ము బీజేపీది సోకు కాంగ్రెస్‌ది అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలు ▶▶ చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో మంజూరైన నిధులను తానే మంజూరు చేయించానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మండిపడ్డారు. శుక్రవారం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... చేవెళ్ల నియోజకవర్గంలోని చందానగర్-కావ్వలిగూడ వయా పెద్ద మంగళారం, మొయినాబాద్, సురంగల్, శ్రీరాంనగర్, వెంకటాపూర్ రోడ్డు 16కిలో మీటర్లకు రూ. 60కోట్లు, హిమాయత్‌నగర్-తంగడపల్లి-ఎల్వార్తి వయా ప్రొద్దటూర్, టంగటూర్ రోడ్డు 11.2కిలో మీటర్లకు రూ.35కోట్లు, చిట్టెంపల్లి-కొకుంట్ల డబల్ రోడ్డుకు 7.90 కిలో మీటర్ల రూ.22కోట్లు, దేవరంపల్లి-శంకర్‌పల్లి డబల్ రోడ్డుకు 14కిలోమీటర్ల రూ.52కోట్లు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఆ నిధులను తానే చేయించానని ఎమ్మెల్యే కాలె యాదయ్య నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏ నిధులు ఎక్కడివి ఎవరు మంజూరు చేయించారో తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, మొకాళ్ల వరకు గుంతలతో ప్రజలు నరకం చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ నుంచి గెలిచి 111జీవో అంటూ బీఆర్ఎస్‌లో చేరారని, ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి గెలిచి అభివృద్ధి అంటూ కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. పైరవీలు చేయడమే పనిగా పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుని ప్రజలతో మమేకమై కేంద్రం నుంచి అధిక నిధులు తెస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కొండకల్, ముబారక్‌పూర్, గొల్లగూడలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. శంషాబాద్-రాకంచర్ల వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిలు తామే నిధులు మంజూరు చేయించామని చెప్పడం సిగ్గుచేటన్నారు. సొమ్ము బీజేపీది సోకు కాంగ్రెస్‌ది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వచ్చాకనే మళ్లీ హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయన్నారు. సొంత ప్రయోజనాల కోసమే ఆర్ఆర్ఆర్‌ను రాంమోహన్‌రెడ్డి వారి ప్రాంతానికి తీసుకెళ్తున్నారని విమర్శించారు. రెండేళ్లలో కాంగ్రెస్ చేవెళ్లలో కిలోమీటర్ మేర కూడా రోడ్డు వేయలేదని, కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. పంచాయతీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పింఛన్లు, నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో ఎంపీ నిధులు రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, యువనాయకులు డా.మల్లారి వైభవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, శర్వలింగం, సామ కృష్ణారెడ్డి, జయశంకర్, కృష్ణ, నాగరాజుగౌడ్, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల కన్వీనర్ పత్తి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

- మంబాపూర్‌లో స్వచ్ఛత హిత సేవా కార్యక్రమంలో పాల్గొన్న డీయల్‌పీఓ ప్రవీణ్‌కుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):** గ్రామాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీయల్‌పీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల ప్రాథమిక పాఠశాలల్లో శ్రమదానంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులచే మానవ హారం పాటించారు. ఈ సందర్భంగా డీయల్‌పీఓ మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛత సేవా కార్యక్రమాలకు గ్రామ ప్రజలు అందరు ముందుకు వచ్చి గ్రామాలను అపరిశుభ్రత లేకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, పంచాయతి కార్యదర్శి సంజీవ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో మానవ హారం పాటిస్తున్న విద్యార్థులు



ప్రచారం చేస్తున్న అధికారులు



చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

# కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

- చెల్లింపులు లేనిపక్షంలో సమ్మెకు వెళ్తాం
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):**
మూడు చింతల పల్లి మున్సిపల్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో వారు ఇళ్ల అద్దెలు చెల్లించలేక, కుటుంబ పోషణలో ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతున్నారు. కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకొని బకాయిలను చెల్లించాలని” శ్రీనివాస్ స్పష్టం చేశారు.

లేకపోతే సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కృష్ణతో పాటు పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# రూ.5కే షర్ట్..ఎగబడిన జనం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 19):** రూ.5కే షర్ట్ అంటూ కొడంగల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గల ఓ వస్త్ర దుకాణ యజమాని ఆఫర్ ప్రకటించడంతో యువకులు దుకాణం ముందు బారులు తీరారు. దుకాణం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆఫర్‌ను శుక్రవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్‌కే పరిమితం చేస్తూ 150 షర్ట్‌లకు వర్తింపజేశాడు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా వ్యాప్తిచెందడంతో యువకులు దుకాణం ముందు భారీ సంఖ్యలో బారులు తీరారు. దుకాణం వద్దకు జనం భారీగా తరలి రావడంతో యజమాని దుకాణం తెరిచేందుకు కష్టపడాల్సి వచ్చింది. చివరికి దుకాణం తెరిచి వచ్చిన వారికి రూ.5కే షర్ట్‌లు అందించాడు. గంటల తరబడి క్యూలో నిలిచినా.. షర్ట్ దక్కని వారు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

# మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో కొత్త కోర్సులు ప్రారంభం

- ప్రిన్సిపాల్ హనుమా నాయక్
- మహిళల సాధికారతకు ప్రత్యేక అవకాశం
- దరఖాస్తుల గడువు 30 వరకు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఐటీఐలో రెండు కొత్త కోర్సులు ప్రారంభించారు. ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ ప్రాసెసింగ్‌లో 40 సీట్లు, సీయింగ్ టెక్నాలజీలో మరో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ యం. హనుమా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులు ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత దృష్ట్యా రూపొందించబడ్డాయని ఆయన వివరించారు. అయితే, పదవ తరగతి ఉత్తీర్ణులై కనీసం 14 సంవత్సరాలు నిండిన బాలికలు, మహిళలు, పురుషులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఐటీఐలో ఇతర ట్రేడ్లలో కూడా ప్రవేశాలు కొనసాగుతున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 30వ తేదీ చివరి గడువు అని గుర్తు చేశారు.

**సంప్రదించాల్సిన నంబర్లు:**
ప్రభుత్వ ఐటీఐ మేడ్చల్ – 90367 22464, 93915 5500.

# కీర్తిశేషులు శివతేజ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు పలకలు,ప్లేట్లు అందజేత





దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19):
దోమ మండల పరిధిలో ని గుండాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు, కుక్కలి పద్మమ్మ వెంకటయ్య దంపతులు తన కుమారుడు కీర్తిశేషులు శివతేజ యొక్క పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా అంగన్వాడి విద్యార్థులకు పలకలు,ప్లేట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జగత్ రెడ్డి , మాజీ సొసైటీ చైర్మన్ డి . ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుజాత వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దోమ బసప్ప, కొల్ల వెంకటయ్య, బోయిని బాలరాజ్, మాజీ పాఠశాలచైర్మన్ కురువ పూర్ణయ్య, చిన్న దస్తయ్య, కుక్కల మహేష్, చాకలి వెంకటయ్య, కోళ్ల గోపాల్, అంగన్వాడీ రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సూపరిండెంట్ చంద్రప్రియ

**కొడంగల్, సెప్టెంబరు 19 (మేజర్ న్యూస్):**
కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రప్రియ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆసుపత్రిలోని రోగులకు ఆమె పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌కు సన్మానం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 19):**
కొడంగల్ తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌ను టీఎన్‌జీవోస్ నియోజకవర్గ అధ్యక్షుడు కొండన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, బాలరంగచారి, పరేశ్, వసీమ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ





ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం భూమి పూజ చేశారు. భవన నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 12 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ నిధులతో నిర్మించనున్న భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దుర్గామాత ఏర్పాటుకు ముమ్మరంగా ఏర్పాట్లు....మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత ను ప్రతిష్టించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం శుక్రవారం పరిశీలించి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతిఏటా గ్రామంలో అమ్మవారికి విశేష పూజలు చేయడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం దుర్గామాత ప్రతిష్టకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భక్తులు పెద్దలు సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

# జల్ పల్లిలో స్వచ్ఛ ప్రతిజ్ఞ...స్వచ్ఛ ర్యాలీ కార్యక్రమం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమంలో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛ ప్రతిజ్ఞ... స్వచ్ఛ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, శ్రీరామ కాలనీ కోటి విద్యాలయ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులచే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేసి, శ్రీరామ కాలనీలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించి, పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమం కేవలం పరిశుభ్రత చర్య మాత్రమే కాకుండా, ఆరోగ్యకరమైన, సుస్థిర భారత నిర్మాణానికి ఒక ఉద్యమమని, స్వచ్ఛత ప్రతిజ్ఞ, స్వచ్ఛ ర్యాలీ వంటి కార్యక్రమాలు సమూహ చైతన్యాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. మనమందరం కలిసి కృషిచేసి, రాబోయే తరాల కోసం పరిశుభ్రమైన భవిష్యత్తును నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అర్షద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ మోయిముద్దీన్, పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, మున్సిపల్ పారిశుధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, కోటి విద్యాలయ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చెత్త కుప్పలు.. బాలాపూర్ దురవస్థపై బీజేపీ తీవ్ర ఆగ్రహం





బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ఏర్పడిన దారుణ పరిస్థితులపై భారతీయ జనతా పార్టీ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు.బాలాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుటే చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తుండడం, వీధులు బురదతో నిండిపోవడం, డ్రైనేజీలు లీకై ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులోకి నెడుతున్న తీరు దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత దయనీయమైన పరిస్థితి ఊరిలోనే ఉంటూ మాజీ మేయర్ ఏం చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు..? ఇక్కడనే నివాసులైన అదేవిధంగా మాజీ డిప్యూటీ మేయర్ ఈ దురవస్థ చూడరా? ప్రజలు ఎన్నుకున్న మాజీ కార్పొరేటర్లు ఇప్పటికీ నిశ్శబ్దంగా ఎందుకు ఉన్నారు.. అని ప్రశ్నించారు.?
అధికారులు బాధ్యతారాహిత్యంగా కేవలం జీతాలు వసూలు చేసుకుంటూ సమస్యలపై కళ్ళు మూసుకున్నారని ఆరోపించారు. ప్రజలు పన్నులు కట్టేది చెత్త కుప్పల్లో, మురికిలో జీవించేందుకా అని మండిపడ్డారు.
ప్రజా సమస్యలపై స్పందించని అధికారులు, నిశ్శబ్దంగా కూర్చున్న మాజీ ప్రజాప్రతినిధులు వెంటనే మేల్కొని పని చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే మీకు బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. బాలాపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# విధి నిర్వహణ ప్రతిభకు ప్రశంసా



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహేశ్వరం ఎస్ఓటీ ఎస్సై ఎ.ఎ.రాజు కు రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరెడ్మెట్ లో శుక్రవారం రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్, చేతులమీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాల ద్వారా గుర్తిస్తారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం 2025, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ (జూన్ 2, 2025) సందర్భంగా పథకాలు వచ్చిన వారికి ఉత్తమ సేవ, సేవ పథకాలు అందజేయడం జరిగిందన్నారు.పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి సీసీ రోడ్డు వేయాలి

### సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రికి సీసీ రోడ్డు వేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డును మండల కమిటీ సభ్యులు కృష్ణతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో రోగులతో, సిబ్బందితో సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతినిత్యం అనేక మంది అనారోగ్యంతో చికిత్స నిమిత్తం వస్తుంటారని,దీనితో పాటు గర్భిణీ స్త్రీలు వస్తుంటారని రోడ్డు గుంతలు ఏర్పడి బురద మయంగా మారిందన్నారు. ప్రయాణం కొనసాగించాలని నరకప్రాయంగా మారిందని ఆవేదన చెందారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు పూర్తి చేసేవిధంగా అధికారులను ఆదేశించాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### విద్యార్థులకు పిలుపునిచ్చిన ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19): ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపీడీవో సరిత విద్యార్థులకు పిలుపునిచ్చారు.“ స్వచ్ఛతా హీ సేవా” కార్యక్రమంలోభాగంగా మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ సాధించిన విద్యార్థులు బహుమతులు అందించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మానవహారం నిర్వహించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భార్గవి, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

### టిప్పర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): మాడ్గుల మండలం కలకొండ శివారులో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు టిఎస్07యుకె 5535 నంబర్ గల టిప్పర్ అనుమానస్పదంగా కనిపించడంతో అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బైరాపూర్ వాగు నుండి హైద్రాబాద్‌కు ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించి మాడ్గుల పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న టిప్పర్ యజమాని బాలమోని చంద్రయ్య, డ్రైవర్ నెల్లెపల్లి శ్రీశైలంపై కేసు నమోదు చేసి టిప్పర్‌ను సీజ్ చేసినట్లు సి.ఐ వివరించారు.

# బీరప్ప కామరాతిదేవి ఆలయాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో కురుమసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప, కామరాతిదేవి ఆలయాభివృద్ధికి సహకరించాలని కోరుతూ శుక్రవారం కురుమ సంఘం నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపించినట్లు మాడ్గుల మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని, ఆలయం వద్ద బోరు మోటరు, కాంపౌండ్ వాల్, సిసి రోడ్డు, వాటర్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కురుమసంఘం నాయకులకు హామి ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, కంఠమహేశ్వరస్వామి ఆలయకమిటి చైర్మన్ బాలమోని రవికుమార్‌గౌడ్, గౌడసంఘం నాయకులు కేశమోని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బాలమోని కృష్ణయ్య గౌడు, అల్వాల వెంకటయ్యగౌడ్, గౌని యాదయ్య గౌడ్, గౌని శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు, కురుమ సంఘం నాయకులు నాప బీరయ్య, చింతకింది శేఖర్, బన్నె రాములు, బండి యాదయ్య కట్ట యాదయ్య, చిక్కల రాజు, నాప రఘు, బన్నె శ్రీను, నవీన్ తదితరులు ఉన్నట్లు నర్సింహ్మాగౌడ్ వివరించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

### - ఎంపీడీవో కుసుమ మాధురి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, అధికారులు జాతీయ రహదారిపై ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత అందరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. పరిశుభ్రత తోనే అంటురోగాలు, సీజనల్ వ్యాధులు దూరమవుతాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ ఫయీం ఖాద్రి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎంఈఓ పాండు, ఎం పి ఓ వినోద,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవరావ్, ప్రధానోపాధ్యాయులు, రామలక్ష్మి, పద్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బతుకమ్మ సంబురాలకు ఏర్పాట్లు పరిశీలించిన ఎంపిడిఓ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): విజయదశిమి పండుగను పురస్కరించుకొని నిర్వహించే బతుకమ్మ సంబురాలకు శుక్రవారం పంచాయతి కార్యదర్శి అల్లాజీ, స్థానికులతో కలిసి గ్రామపంచాయతి ప్రత్యేకాధికారిణి, ఎంపిడిఓ సుజాత నాయక్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని దేవర చెరువులో బతుకమ్మల నిమర్జనాలకు సంబంధించి చేపట్టవలిసిన చర్యలకు పంచాయతి కార్యదర్శి అల్లాజీ కి ఆమె పలు సూచనలు చేశారు. దేవర చెరువును పరిశీలించినవారిలో ఎంపిడిఓ, పంచాయతి కార్యదర్శితో పాటు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూర్ వెంకటేష్, నాయకులు బ్రహ్మాచారి, రాజు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):జల్ పల్లి మున్సిపాలిటీ 7వ వార్డ్ యాహియా నగర్ లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ స్థానిక ప్రజలతో కలిసి విద్యుత్ అధికారులను సంప్రదించారు. ఈ మేరకు విద్యుత్ అధికారులు యాహియా నగర్ లో విద్యుత్ సమస్యలపై బస్తీబాట నిర్వహించారు. అక్కడి ప్రజలు విద్యుత్ సమస్యలపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు తెలిపారు. విద్యుత్ స్తంభాలకు వైర్లు లేకపోవడం, కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు లేకపోవడం, రాత్రి సమయాలలో స్ట్రీట్ లైట్స్ వెలగకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అక్కడ నెలకొన్న విద్యుత్ సమస్యలపై స్పందించిన విద్యుత్ అధికారులు ఎస్ఈ శ్రీరామ్ మోహన్, డిఈ గోపాలకృష్ణ, ఏడిఈ శంకర్ దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, లైన్మెన్లు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం : ఎంఈవో రాందాస్




మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంఈవో రాందాస్ అన్నారు. మండలంలోని దాద్‌పల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాతల సహకారంతో శుక్రవారం బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ.. అనేకమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని ఎంఈవో తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాకుండా చాలామంది దాతలు ముందుకు వచ్చి తమ దాతృత్వం చాటుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. దాతల సహకారాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈవో సూచించారు. విద్యార్థులకు బూట్లను పంపిణీ చేసిన దాత మీనుగు శ్రీనివాస్‌ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ఎన్ యాదగిరి, ఉపాధ్యాయులు డి. ప్రసన్న కుమారి, ఎండీ జావేద్, ఎం శోభారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుల ఫిర్యాదు



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : దేశ ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. శుక్రవారం బీజేపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నరేంద్ర మోడీ పట్ల అసభ్యంగా మాట్లాడంతో శుక్రవారం బీజేపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారమోని శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరాల పాండు, మండల అద్యక్షుడు నూకం రాజు ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి వెదిరే జగదీశ్వర్ రెడ్డి, నాయకులు జెనిగే సురేష్ యాదవ్, జంగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

### భారీ వర్షాల కారణంగా నీటిలో మునిగిన సౌభాగ్య నగర్ కాలనీ సిబ్బందితో కలిసి వర్షపు నీటిని తొలగిస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు కాలనీలు నీట మునిగాయి. హైదర్ షాకోట్ లోని సౌభాగ్యనగర్ హీరా నగర్ కాలనీ లలో అపార్ట్మెంట్ సెల్లార్లల లోకి వర్షపు నీరు చేరి వాహనాలు నీట మునిగిపోయాయి. సమాచారం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి కాలనీలలో పర్యటించి వర్షపు నీటిని మోటార్ల ద్వారా తొలగించి కాలనీవాసులకు భరోసానిచ్చారు. దీంతో కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డిని అభినందించారు.

# ఆశ్రమ పాఠశాల డైలీ వర్కర్లు సమ్మె బాట - బడి పిల్లలు ఇంటి బాట

### డైలీ వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లలో పని చేస్తున్న డైలీ వేజ్ ,కాంటినింజెంట్ వర్కర్ల న్యాయమైన సమస్యలను డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో శుక్రవారం కడ్తాల్, ఆమనగల్, మైసిగండి తదితర ప్రాంతాలకు చెందిన ఆశ్రమ పాఠశాలల డైలీ వర్కర్ల సమ్మె కార్యక్రమానికి ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా గత 8 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న డైలీవేజ్ కార్మికుల డిమాండ్లను పట్టించుకోకుండ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవ హరిం చ డాన్ని లక్ష్మీనర్సింహ్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమైనందున్నే విధిలేక సిబ్బంది సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. గతంలో ఆయా పాఠశాలలలో పనిచేస్తున్న వర్కర్లకు 13,800 రూపాయలు వచ్చే జీతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 11,700 రూపాయలకు తగ్గించడం ఎంతవరకు సమంజసమని లక్ష్మీనర్సింహ్మారెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం జీవో నెంబర్ 64 వెంటనే ఉపసంహరించుకొని, ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే వారికి జీతభత్యాలు అందించాలని డిమాండ్ చేశారు. సుమారు 10 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వర్కర్ల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని, వెంటనే పెండింగులో ఉన్న పది నెలల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పందన లేనందున సమ్మెలో మార్పు లేకపోవడంతో విద్యార్థులు చేసేది లేక ఇంటి బాట పట్టడంతో, విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుందని ధ్వజ మెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్క రించాలని లేనిచో ఉద్యమం మరింత తీవ్రతరంగా రూపుదిద్దుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, బీసీ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, మాజీ గ్రామ రైతు కోఆర్డినేటర్ నర్సింహ్మ,బీఆర్ఎస్ నాయకులు గూద రాములు, సిద్దిగారి దాసు,అమృతం పాండు, గుడెపు మహేష్,శేఖర్, సురేష్,మహిళా వర్కర్లు సైదమ్మ, సంతోష,అలివేలు,పద్మ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.